



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 5 డిసెంబర్ 2025 పేజీలు 8


# ఏసీబీ దూకుడు..!



ఏడీ సర్వేయర్ శ్రీనివాస్

- అవినీతి అధికారులే టార్గెట్, కలకలం రేపుతున్న వరుస దాడులు
- బాధితుల ఫిర్యాదుతో వలపన్ని పట్టుకుంటున్న అధికారులు
- జిల్లా కలెక్టరేట్‌లోని ఏడీ సర్వేయర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు
- ఆదాయానికి మించిన ఆస్తుల ఫిర్యాదుతో ఏడీ శ్రీనివాస్‌పై విచారణ




జిల్లా కలెక్టరేట్‌లోని ఏడీ సర్వేయర్ కార్యాలయం

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** జిల్లాలో అవినీతి నిరోధక శాక దూకుడు పెంచింది. నిత్యం తనిఖీలు చేస్తూ.. అవినీతి అధికారులను హడలెత్తిస్తున్నారు. లంచాలు తీసుకుంటున్న అధికారులను వల వేసి మరి పట్టుకుంటున్నారు. అంతే కాకుండా అక్రమాస్తుల కేసులో ఆకస్మిక తనిఖీలు సైతం చేపడుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కటకటాల్లోకి పంపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణమే

మిగతా 2లో

# మక్కలకు మద్దతు ధర కల్పిస్తున్నాం

- చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** మక్కలకు మద్దతు ధర కల్పిస్తున్నట్లు చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి తెలిపారు. మక్కల్లో మస్తు దోపిడి అనే కథనంపై ఆయన స్పందించారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ తరపునా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్వింటాకు రూ.2400 మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. దళారుల బెడద నుంచి తప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేవెళ్ల కేంద్రానికి ఇప్పటికే 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా మక్కలు రావడం జరిగిందని ఎప్పటికప్పుడు తూకం వేస్తున్నట్లు చెప్పారు. గోనె సంచులకు 25 రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ట్రాన్స్‌పోర్టు సకాలంలో అందక కొంత నిల్వ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మక్కలు తేమ శాతం 13పై ఉన్న గింజలను సేకరిస్తున్నట్లు చెప్పారు. చేవెళ్ల కేంద్రానికి శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్, చేవెళ్ల మండలాల రైతులు వస్తున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

## పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

2లో



# శంకుస్థాపనకే పరిమితమైన కమ్యూనిటీ హాల్

## 7 ఏళ్లుగా అసంపూర్తి



అసంపూర్తి నిర్మాణంతో కమ్యూనిటీ హాల్..

**మేడ్చల్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 4):** ప్రజల సామూహిక అవసరాల కోసం 2017-18లో ప్రారంభమైన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం నేటికీ అసంపూర్తిగా ఉండటంతో రాజ బొల్లారం తాండ వాసుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవు తోంది. ప్రభుత్వ అభివృద్ధి హామీలు మాటలకే పరిమితమవుతున్నాయని, పనులు పేరుకే శిలాఫలకాలకు మాత్రమే పరిమితమవు తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

రాజ బొల్లారం తాండలో అప్పటి కలెక్టర్ సీడీఎం ఫండ్స్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసి మినీ ఫంక్షన్ హాల్‌కు నిధులు విడుదల చేశారు. పనులు

మిగతా 2లో

# బరిలో 3,909 అభ్యర్థులు

- 168 సర్పంచ్ స్థానాల్లో 530 అభ్యర్థులు పోటీ
- 1,340 వార్డు స్థానాల్లో 3,379 అభ్యర్థులు బరిలో
- ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం, వీటిలో ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. మొదటి విడతలో రాజేంద్రనగర్, షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్‌లో డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి తొలి విడతలో నవంబర్ 29 వరకు నామినేషన్లను స్వీకరించారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీల, డిసెంబర్ 3వ తేదీనా నామినేషన్ల ఉపసంహరణ. 174 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 168 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 530 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1530 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 190 వార్డు స్థానాలు ఏకగ్రీవం మిగతా 1340 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3379 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**168 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు..**

మొదటి విడతలో 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 168 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 530 మంది అభ్యర్థులు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
05 డిసెంబర్ 2025

# ఏసీబీ దూకుడు..!

**మొదటిపేజీ తరువాయి...**

వలపన్ని పట్టుకుంటున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదు రాగానే ఏసీబీ అధికారులు స్పందింస్తుండటంతో అవినీతి అధికారులు పట్టుబుతున్నారు. ఉన్నత ఉద్యోగం, సమాజంలో గౌరవం ఉన్నా అత్యాశకు పోతున్న కొంత మంది అధికారులు లంచాలు తీసుకుంటూ కటకటాల పాలవుతున్నారు. ఇటీవల జిల్లాలో ఏసీబీ వరుస దాడులు కలకలం రేపుతున్నాయి. తాజాగా జిల్లా కలెక్టరేట్‌లోని ఏడీ సర్వేయర్ శ్రీనివాస్ అక్రమా స్తుల కేసులో పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది.

**కొన్ని సంఘటనలు ఇలా..**

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎంవీ భూపాల్‌రెడ్డితో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి కొద్ది నెలల కాలంలో ఏసీబీకి చిక్కారు. నిషేదిత భూమి వ్యవహారంలో రూ.8 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఎల్‌ఆర్‌ఎస్ క్లియర్ కోసం రూ. 4 లక్షలు తీసుకుంటుండగా నార్సింగి మున్సిపల్ కార్పొరేషన్ టీపీవో మణిహారిక ఏసీబి అధికారులకు రెడ్ హాండెడ్‌గా పటుబడ్డారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇబ్రహీంబాగ్ ఆపరేషన్స్ ఏడీఈ అంబేద్కర్‌ను ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అలాగే బినామీ చేవెళ్ల ఏడీఈ రాజేష్ ఇంట్లో సోదాలు నిర్వహించగా బాత్‌రూమ్‌లో రూ.17 లక్షల నగదు సహా కీలక డ్యాకుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ జూలై 24న ఓ హోటల్ యజమాని నుంచి రూ. 2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. మణికొండ మున్సిపల్ పరిధిలో జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి నల్లా కనెక్షన్‌కు రూ. 30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడింది. నెక్నాంపూర్‌లోని ఓ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం కోసం రూ. 2.50 లక్షలు డిమాండ్ చేసిన ఇరిగేషన్ ఏఈ నిఖేష్ గండిపేట సర్వేయర్ గణేష్ ఎన్‌వోసీ జారీ కోసం భారీగా డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడ్డారు. ఏఈ నిఖేష్ రూ.500 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించి కొంత మొత్తాన్ని స్వాధీనం స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బన్సీలాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కార్తీక్ ఏసీబీ కేసులో అరెస్ట్ అయ్యారు. గోపన్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి విద్యుత్ మీటర్ మంజూరుకు రూ.50 వేలు డిమాండ్ చేసి గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీష్ ఏసీబీకి చిక్కారు. ఆయన వంద కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. మాదాపూర్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఎం సుధ జూలై 9న ఓ చిన్న కంపెనీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ కోసం రూ.8 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది. ఏసీబీ అధికారులకు రెడ్ హాండెడ్‌గా దొరికితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటున్నా వదిలిపెట్టడం లేదు. దీంతో మధ్య వర్తులుగా వ్యవహరిస్తున్న వారు కూడా ఏసీబీ కేసుల్లో ఇరుక్కోకతప్పడం లేదు.

**జిల్లా కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు**

రంగారెడ్డి జిల్లా ఏడి సర్వేయర్ శ్రీనివాస్‌పై అవినీతి ఆరోపణలు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఫిర్యాదులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఒకేసారి ఏక కాలంలో ఆరు ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారు. ఏడీ సర్వేయర్‌పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లోని ల్యాండ్ సర్వే కార్యాలయంలో సోదాలు కొనసాగుతుండగా గచ్చిబౌలిలోని మైత్రిహోమ్స్‌లో ఆయన ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, బాలానగర్ ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా గచ్చిబౌలిలోని మైత్రిహోమ్స్‌లో ఆయన ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నారు. ల్యాండ్ రికార్డ్స్ ఏడీగా పెద్ద ఎత్తున ఆక్రమ ఆస్తులు సంపాదించినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో రైస్ మిల్ కూడా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. పలుచోట్ల కంపెనీల్లో షేర్‌లు ఉన్నట్లు ఫిర్యాదులున్నాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌తో పాటు రాయదుర్గంలోని మై హోంలో సాదాలు కొనసాగుతున్నాయి. ఏడీ సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన కమ్యూనిటీ హాల్

**మొదటిపేజీ తరువాయి...**

చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కేవలం నామమాత్రపు నిర్మాణమే చేపట్టి, నిధులు సరిపోలడం లేదంటూ మధ్యలోనే పనులు నిలిపివేశారు. దీంతో అప్పటి గ్రామ పాలకవర్గం జీపీ ఫండ్ నుంచి అదనంగా మరో రూ.5 లక్షలు కేటాయించింది. మొత్తం రూ.25 లక్షలు మంజూరైనా, నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. ఏళ్లుగా పనులు నిలిచిపోవడంతో నిర్మాణంలో వాడిన ఇనుప సామగ్రి ఇప్పటికే తుప్పుపడి పాడవుతోందని తాండ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లిళ్లు, పండుగలు, ఇతర సామాజిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ ఉపయోగపడుతుందని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృథా కాకుండా, ప్రాజెక్టును మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేసి హాల్‌ను ప్రజలకు సేవలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కావాలని, అభివృద్ధి ఫలాలు తాండ ప్రజలకు అందాలని కోరుతున్నామని స్థానికులు తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):** రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ... 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై






అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... జిల్లాలో 594 గ్రామపంచాయతీలు, 5058 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ అధికారుల పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్ష్ చౌదరి, అడిషనల్ ఎస్పీ రాము నాయక్, ఎక్స్ పెండిచర్ అబ్జార్వర్ రమేష్ కుమార్, ఆర్‌డిఓ వాసు చంద్ర, డిప్యూటీ కలెక్టర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బరిలో 3,909 అభ్యర్థులు

**మొదటిపేజీ తరువాయి...**

బరిలో నిలిచారు.

**1,340 వార్డు స్థానాలకు ఎన్నికలు..**

జిల్లాలో 1530 వార్డు స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 190 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో మిగిలిన 1340 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాల్లో మొత్తం 3379 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

**ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం..**

జిల్లాలోని ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఫరూక్‌నగర్, కేశంపేట, నందిగామ మండలంలో ఒక్కో గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా కొందుర్గు మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవమయ్యాయి. కేశంపేట మండలంలోని దేవునిగుడి తండా, కొందుర్గు మండలంలో చెరుకుపల్లి, పాత అగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, నందిగామ మండలంలోని కన్హా ఏకగ్రీవమయ్యాయి.

**190 వార్డులు ఏకగ్రీవం..**

జిల్లాలో 190 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా ఫరూక్‌నగర్ మండలంలో 59 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా అత్యల్పంగా నందిగామ మండలంలో 11 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవం అయిన వాటిలో చౌదరిగూడ మండలంలో 31, కేశంపేటలో 25, కొందుర్గులో30, కొత్తూరులో 22, శంషాబాద్ మండలంలో 12 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.

**922 నామినేషన్ల ఉపసంహరణ..**

సర్పంచ్ స్థానాలకు వచ్చిన నామినేషన్లలో 310 మంది సర్పంచ్ అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అలాగే వార్డు స్థానాలకు 612 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు.

# పేదలకు కేటాయించిన ప్లాట్లను కాపాడాలని డిమాండ్

**● తహసిల్దార్‌కు బాధితుల వినతి ● మాజీ కౌన్సిలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల ఆగ్రహం ● "బీఆర్ఎస్" పేరు చెప్పి 200 ప్లాట్ల అక్రమ విక్రయం ● లేఖలో సంచలన ఆరోపణలు**



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4):**

తూంకుంట పురపాలక సంఘం పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో పేద కుటుంబాలకు ప్రభుత్వం గతంలో కేటాయించిన ప్లాట్లపై భారీ అక్రమాలు జరిగినట్లు గ్రామస్థులు గురువారం సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో, పేద ప్రజలకు దక్కాల్సిన భూములను కాపాడి, అసలైన లబ్ధిదారులకు తిరిగి అందించాలని కోరుతూ బాధితులు గురువారం మండల తహసిల్దార్‌కు లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు.

వినతి పత్రంలో, 2003లో అప్పటి ప్రభుత్వం బిట్స్ కాలనీలో 80 గజాల చొప్పున మొత్తం 1011 ప్లాట్లను పేదలకు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇంటి నంబర్ పొందాలంటే ఒక్కో కుటుంబం లక్ష రూపాయలు చెల్లించాలని అప్పటి మూడో వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి రజిని భర్త వేణుగోపాల్ రెడ్డి, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి దౌర్జన్యంగా డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు ఆరోపించారు.

కోరిన మొత్తాన్ని ఇవ్వని నిరుపేద కుటుంబాలను బెదిరించి, ఇళ్లు నిర్మించనివ్వకుండా అడ్డుపడ్డారని తెలిపారు. అనంతరం, తమ అనుచరుల భార్యల పేర్లు ఉపయోగించి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ఒక్కో ప్లాటు 6 లక్షల రూపాయల చొప్పున మొత్తం 200 ప్లాట్లను అక్రమంగా విక్రయించి భారీగా లబ్ధి పొందారని లేఖలో పేర్కొన్నారు.

ఈ అక్రమ విక్రయాల వల్ల నిజమైన పేద లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని, మోసానికి పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అప్పటికప్పుడు అధికారులు రంగంలోకి దిగి, భూకేటాయింపుల వివరాలు పరిశీలించి, పేదలకు దక్కాల్సిన ప్లాట్లను రక్షించాలని తెలిపారు.

అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో, ప్రజల మధ్యలో ఉంటూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, న్యాయం కోసం ఉద్యమబాట పట్టేందుకు సిద్ధమని గ్రామస్థులు స్పష్టం చేశారు. పేద ప్రజలకు కేటాయించిన భూముల రక్షణ కోసం అధికారులు సత్వరమే స్పందించి న్యాయం చేయాలని అంతాయిపల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# గురువులే సమాజానికి మూలస్తంభాలు

## - కీసరగుట్టలో ఘనంగా యం.వీ.ఆర్. గురుసేవా ట్రస్ట్ వార్షికోత్సవం



**కీసర, మేజర్‌న్యూస్(డిసెంబర్, 4):**

గురువులు సమాజానికి మూలస్తంభాలని, లోకంలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానజ్యోతులను వెలిగించే ప్రకాశమూర్తులు గురువులనే అభిప్రాయాన్ని పండితులు ఏకగ్రీవంగా వ్యక్తం చేశారు. పురోహిత సార్వభౌమ, అధ్యాపక శిరోమణి ప్రొఫెసర్. మార్తి వేంకట్రామశర్మ శిష్యుల ఆధ్వర్యంలో నెలకొల్పబడిన యం.వీ. ఆర్. గురు సేవ ట్రస్ట్ వార్షికోత్సవ కార్యక్రమం కీసరగుట్టలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ తరపున విశిష్ట గురుసేవకులకు 'గురురత్న - 2025' పురస్కారాలను ప్రదానం చేశారు. వేదాధ్యయనం, ధార్మిక సేవా రంగాల్లో విశేష కృషి చేసిన డా. విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణఘనపాఠీ, ధర్మశాస్త్ర పాండిత్యంలో పేరుగాంచిన డా. మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి, ఘనపాఠ సంప్రదాయ ప్రతినిధి బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్రహ్మణ్య ఘనపాఠి, అధ్యాపక, పురోహిత రంగాల్లో సేవలందించిన బ్రహ్మశ్రీ యల్లంభట్ల సీతారామశాస్త్రిలకు ఈ పురస్కారాలను అందజేశారు. పండితుల ప్రసంగాలు విద్యార్థులు, భక్తుల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయి. గురుతత్వం - జ్ఞాన ప్రసారానికి మాత్రమే పరిమితం కాక, మానవ నిర్మాణానికి దారి చూపే దివ్య జ్యోతిగా నిలుస్తుందని పండితులు పేర్కొన్నారు. సమాజ పురోగతి గురుసేవా విలువలపై ఆధారపడి ఉంటుందని ప్రసంగాల్లో హైలెట్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపన్యాసకులు, గురుదేవులు ప్రొఫెసర్. మార్తి వేంకట్రామశర్మతో పాటు ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస శర్మ, ప్రముఖ వేదాచార్యులు దామోదరాచార్యులు, కార్యదర్శి సంపత్కుమారశర్మ, నిర్వహణ ప్రతినిధులు ప్రమోద్ కుమార్ శర్మ, సిద్ధార్థ శర్మ, దామోద రాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ చేపడుతున్న గురుసేవా కార్యక్రమాలను వివరించి, భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు.

వార్షికోత్సవం ధర్మప్రచార, గురుసేవా ఉద్యమానికి మరింత బలం చేకూర్చిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. గురువుల సేవలను గుర్తించి సత్సంప్రదాయ పరిరక్షణకు నిత్యం కృషి చేయాల్సిన అవసరం ఉందని భక్తులు, శిష్యులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం...

**● మేడ్చల్ కలెక్టరేట్‌లో రోశయ్య 4వ వర్ధంతి ● ఘనంగా నివాళులు**



**మేడ్చల్,జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4):** ఆర్థిక పరిపాలనలో విశిష్ట జ్ఞానం, ప్రజాసేవలో అపార అంకితభావం, విధి నిర్వహణలో అనుసరించిన క్రమశిక్షణతో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న డాక్టర్ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి కార్యక్రమం మెడ్చల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తక్కువగా మాట్లాడి, ఎక్కువగా పని చేయడమే లక్ష్యంగా పనిచేసిన ఆయన కార్యశైలి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని జిల్లా అధికారులు ఈ సందర్భంగా కొనియాడారు.

గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమానికి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వై. దామోదర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాంబశివరావు హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేపట్టిన ఆర్థిక విధానాలు, అభివృద్ధి సంబంధ నిర్ణయాలు ప్రభుత్వ పాలనకు మార్గదర్శకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు.

ఈ వర్ధంతి కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖాధికారిని విజయ కుమారి, డిటిఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్వో స్వర్ణలత కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై చిత్రపటానికి పూలు సమర్పిస్తూ నివాళులు అర్పించి రోశయ్య సేవలను, పాలన పట్ల ఉన్న నిబద్ధతను, నిజాయతీని భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం, ఆర్థిక క్రమశిక్షణ కోసం ఆయన చూపిన అచంచల పట్టుదల భావితరాలకు నిరంతర స్ఫూర్తిగా నిలవాలని అధికారులు ఆకాంక్షించారు. అనంతరం సమావేశ మందిరంలో అందరూ మౌన నివాళి పాటించి కార్యక్రమాన్ని ముగించారు.

# కొనసాగుతున్న నామినేషన్‌లో ప్రక్రియ..

## 2వ రోజు జోరుగా నామినేషన్లు..





**పూడూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4):** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థులు రెండవ రోజు భారీగా నామినేషన్ వేయడం జరిగింది. గురువారం మండల పరిధిలోని సోమన్గుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థులు గా నర్సింలు,దయాకర్,రాకంచెర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిక్య నాయక్,చెన్గోముల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యాదగిరి గౌడ్,కంకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిరటి నర్సింలు, సిరిగాయపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అంబటి రాజు, కేరవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కటం రామచంద్రయ్యా,తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లలిత,మిట్ట కంకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గోపాల్‌లు ఆయా కేంద్రాలలో అభ్యర్థులు నామినేసిన్‌లు వేయడం జరిగింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ మద్దతుదారుల తో కలిసి ర్యాలీగా వచ్చి నామినేషన్ వేయడం జరిగింది. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేశారు.

# సాయిని మహదేవమ్మకు భారీ మెజార్టీతో గెలిపిద్దాం...

**● ఇంటింట ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మహదేవమ్మ**



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సాయిని మహదేవి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 04):**

పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తెలియచేశారు. గురువారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి మహదేవమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు మంబాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు సాయిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, ప్రకాశం, నారాయణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్ ,దేవాలయ చైర్మన్ ముద్దిని రాములు, నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



# బీజేపీలో చేరిన ముచ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కందుకూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్ 04):కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు బీజేపీలో చేరారు. గురువారం రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్‌భూపాల్ గౌడ్, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్,రేవల్లి రవీందర్,ఊటు మహేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈసందర్భంగా కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పల్లుగుట్టను ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతా : మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4): ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పల్లుగుట్ట వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లుగుట్ట వార్డులో రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.5లక్షలతో వీధి దీపాలను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్‌రెడ్డి సహకారంతో పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు.గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ జి.బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు నడిపెల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ జి.నారాయణగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్గారి కార్తీక్‌రెడ్డి, నారాయణగౌడ్, మాజీ ఉపసర్పంచులు బుల్కాపురం నరసింహారెడ్డి, గుడెపు రంగారెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, నాయకులు పులగుర్ల బుచ్చిరెడ్డి, మల్గారి రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కేశపల్లి శేఖర్‌రెడ్డి, పందిరి రాఘవేందర్, నడిపెల్లి శ్రీశైలం, ఆర్.వెంకట్‌రెడ్డి, గంగిడి మధుసూదన్‌రెడ్డి, కేశపల్లి నర్సింహ్మారెడ్డి, కేశపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, బండారు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల మల్లారెడ్డి, గుర్రాల జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజెపి జిల్లా నేతల సమక్షంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ సమక్షంలో నర్సాయపల్లి జి.పి సర్పంచ్ అభ్యర్థినీగా కడారి అలివేలు నామినేషన్ దాఖలు
- బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు కోట్ల వెంకటేష్‌తో కలిసి మాడ్గుల సర్పంచ్ అభ్యర్థిగా ఎర్కలి నాగమణికాటంగౌడ్ నామినేషన్ దాఖలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న పోలింగ్ జరుగనున్న మాడ్గుల మండలంలో నామినేషన్ల ప్రక్రియ రెండోరోజుకు చేరింది. ఈసందర్భంగా మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామపంచాయతి బిజెపి మద్దతు సర్పంచ్ అభ్యర్థినీగా కడారి అలివేలు గురువారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, ప్రతిపాధకుడు విజయ్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి కొల్కులపల్లి రైతువేదిక క్లస్టర్‌లో నామినేషన్ దాఖలు చేయగా ఇదే గ్రామపంచాయతి 7వ వార్డుకు బిజెవైఎం కార్యవర్గసభ్యులు కడారి రమేష్‌యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా మాడ్గుల గ్రామపంచాయతి బిజెపి మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీగా ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్ సతీమణి ఎర్కలి నాగమణి గురువారం బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు కోట్ల వెంకటేష్,తో కలిసి మాడ్గుల రైతువేదిక క్లస్టర్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఇదే గ్రామపంచాయతి 1వ వార్డుకు మెట్టు కృష్ణయ్య, 10వ వార్డుకు ఎమ్మె శివలీలశేఖర్, 13వ వార్డుకు జక్కుల సత్తెమ్మ జంగయ్యయాదవ్‌లు బిజెపి మద్ధతు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన

### ఎంపీడీవో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను ఎంపీడీవో బాలశంకర్ పరిశీలించారు. గురువారం మండలంలోని జాపాల, బోడకొండ, లోయపల్లి గ్రామాలలో వేసే నామినేషన్ ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాలను వెంటనే స్కానింగ్ చేసి టీ పోల్ యాప్‌లో అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మురళీ మోహన్, నర్సింహ, ఫర్హాన్ తదితరులు ఉన్నారు.

రెండవ రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా సర్పంచ్ కు 25, వార్డు సభ్యులు 94 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు వేసారని ఎంపిడివో బాల శంకర్ తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుసభ్యులకు మాజీ జడ్పిటిసి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి 1వ వార్డు, 2వ వార్డులను తాండవాసులు ఏకగ్రీవం చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మద్ధతు అభ్యర్థులు 1వ వార్డుకు నేనావత్ అఖిల, 2వ వార్డుకు శ్రీనునాయక్‌లను ఏకగ్రీవం చేయగా ఏకగ్రీవ వార్డుసభ్యులను కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నప్పటికి ఆయా వార్డులకు బరిలో ఉన్న ఇతరులను ఒప్పించి తమ నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేయించి రెండు వార్డులను ఏకగ్రీవం చేయడం అభినంధణీయమని దశరథ్‌నాయక్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్, బిఆర్ఎస్ , తాండ నాయకులు పాండు నాయక్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్, భీమన్ నాయక్, జగన్ నాయక్, కిషన్, రాజు, నవీన్, రంగా పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం...





మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4): మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్‌నెంబర్ 13 కుందన్‌నగర్‌లో ఐడిఎల్ బిల్డర్స్ సురేష్ ఆద్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పూజ గురువు మల్లికార్జున గురుస్వామి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో వందలాదిగా స్వాములు పాల్గొని ఘనంగా పడి పూజ నిర్వహించారు. ఐడిఎల్ బిల్డర్స్ ఆద్వర్యంలో స్వాములకు 40 రోజులు అన్నదానంతో పాటు అల్పాహారం అందజేస్తామని ఆయన తెలిపారు. అలాగే 23వ తారీకు ఇరుముడితో శబరిమలై దర్శనం వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, మల్లికార్జున్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా దీవించండి..

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా..
- బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుదర్శన్ యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 4): మహేశ్వరం గ్రామ పంచాయితి సర్పంచ్‌గా దీవించండి గ్రామన్నా అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. గురువారం మహేశ్వరం గ్రామ పంచాయితి కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషను దాఖ లు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు 437 నామినేషన్లు



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 04): కందుకూరు మండలంలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవరోజు నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. గురువారం మండలంలోని 10 క్లస్టర్ల నుండి సర్పంచి పదవులకు 54, వార్డు సభ్యులకు 383 నామినేషన్లు వచ్చాయని ఎంపీడీవో సరిత తెలిపారు. నామినేషన్లు వేయాడానికి తరలిరావడంతో క్యూలైన్‌లో ఉన్న అభ్యర్థుల నుండి రాత్రి 8 గంటలకు వరకు నామినేషన్లు స్వీకరించారు.

తాండూరు టౌన్‌లోని వివిఎచ్‌ఎస్ పాఠశాల దగ్గర సాగుతున్న

# అక్రమ నిర్మాణాలకు బ్రేక్...

● వివాదంగా సాగుతున్న కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి.
● ఇందులో సీఎం రేవంత్ సోదరుని పాత్రతో పాటు, పలువురి పెద్దలు, పలువురి బ్రోకర్స్ పాత్ర.
● రాజకీయ నేతల ఆధిపత్య పోరులో "బలి అవుతున్న అధికారులు"
● పేదల పెన్నిధిగా పేరు పొందిన కలెక్టర్ జైన్ ఆదేశాల మేరకు రంగంలో దిగిన అధికారులు.



అక్రమ నిర్మాణాలకు బ్రేక్ వేసిన అధికారులు

తాండూరు ,మేజర్ న్యూస్(డిసెంబర్ 04): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగంచి ఉన్న విజయ విద్యాలయహై స్కూల్ (వి విఎహెఎస్) పాఠశాల వెనుకలో కొనసాగుతున్న నిర్మాణాలకు ఎట్టకేలకు గురువారం నాడు అధికారు లు తాత్కాలికంగా బ్రేక్ వేశారు.తాండూరు తహస ల్దార్ తారసింగ్,మున్సిపల్ కమిషనర్ యాదగిరిలు తమ తమ సిబ్బంది తో కలిసి అక్రమ నిర్మాణాలను నిలిపివేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు రెండు శాఖలకు చెందిన అధికారు లు రంగంలో దిగి అక్కడ కొనసాగుతున్న పనులను నిలిపివేశారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి సోదరుడైన షాడో సీఎంగా వ్యవ హారిస్తున్న తిరుపతి రెడ్డి తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, పలువురు రాజకీయ బ్రోకర్స్ పాత్ర ఉన్నట్లు తాండూరులో ఎక్కడ చూసిన చర్చ సాగుతుంది.ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి తాండూరులోని సర్వే నెంబర్ 111 లో ప్రభుత్వానికి చెందిన దాదాపుగా పద్నాలుగు ఎకరాల పద్నాలుగు గుంటల భూమి ఉంది ఇందులో గతంలో రకరకాలుగా ప్రభుత్వని బంధల మేరకు,అక్రమలతో ఎన్నో నిర్మాణాలు జరిగాయి. ఇప్పుడు మాత్రం దాదాపుగా మూడునుండి నాలుగు ఎకరాల మేరకు ఖాళీ స్థలం ఉంది.ఇందులోనే వివి ఎచ్ఎస్ పాఠశాలకు సంబంధించి అదనపు గదులు నిర్మాణం అంటూ కొన్ని నెలల నుండి పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ పదహారు గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఒక్క కోటి యాభై లక్షల రూపా యల వ్యయంతో ఈ గదుల నిర్మాణానికి పునుకున్నారు. పసారం శాంత్ కుమార్ కుటుంబ సభ్యులు డొనేట్ చేసిన డబ్బులతో ఈ నిర్మాణాలకు శ్రీకారం చేశారు.ఈ నిర్మాణాలు ప్రభుత్వభూమిలో సాగుతున్నాయి అని,అంతేగాక మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయి అని పలువురు ప్రభుత్వానికి పిర్యాదులు చేయడంతో ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పనులను నిలిపివేశారు దింతో తాండూరు లో ఎక్కడ చూసిన రక రకాల చర్చ సాగుతుంది ఇదిలా ఉండగా తాండూరు తహసీల్దార్ తారసింగ్ సింగ్ ను సూర్య ప్రతి నిధి సంప్రదించగా ప్రభుత్వభూమిలోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్న న్నాయిఅని కలెక్టర్ ఆదేశాలమేరకు అక్కడకు వెళ్లి పనులు అపి వేసినట్లు పేర్కొన్నారు వెను వెంటనే సర్వే నెంబర్ 111లో గల భూమి సర్వే చేసి కలెక్టర్ కు నివేదిక అందిస్తాం అని చెప్పారు ప్రభుత్వభూములను ఎవరు కబ్జా చేసిన కోరాడ దులిపిస్తాం అని పేర్కొన్నారు . కొందరి నేతలతో అధికారులు ఇబ్బందులు పడవల్సివస్తుంది అని అని ఆవేదనతో పేర్కొన్నారు.

## సాకమోల్ల శివను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● రెగోండి మాజీ సర్పంచ్ హైదర్



మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో రెగోండి సర్పంచ్ అభ్యర్థి శివ

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :
పెద్దేముల్ మండల రెగోండి గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలోని పలు వార్డులల్లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమోల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



7వ వార్డు బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థి అఫ్రోజ్ ఆసీఫ్

# పంచాయతీ ఎన్నికల్లో హైటెక్ ప్రచారం

## సోషల్ మీడియా వేదికగా ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పోటీదారులు...



జిన్‌గుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి.



చెన్నప్ప అల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి.

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):
సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రచారం కొత్త పుంతలు తొక్కుతున్నది.ఫేస్‌బుక్, వాట్సాప్‌లే వేదికగా ఓటు వేయాలని పోటీదారులు అభ్యర్థిస్తున్నారు.

అలాగే కొంతమంది గ్రూపు క్రియేట్ చేసి తమ నాయకులను ఎన్నుకోవాలని ప్రచారం చేస్తున్నారు. తాండూరు మండల పరిధిలోని జిన్‌గుర్తి, కోత్లాపూర్, మల్కాపూర్, గౌతాపూర్, అల్లాపూర్ గ్రామాలలో సుమారు లక్షకు పైగా సెల్‌ఫోన్ వినియోగదారులు సోషల్ మీడియా ద్వారా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గతంలో పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు వాల్ పోస్టర్లు, డోర్ పోస్టర్లు, గుర్తులతో కూడిన స్లిప్పులను మాత్రమే వినియోగించేవారు.ప్రస్తుతం ఎన్నికల్లో ఎక్కువ మంది యువకులే పోటీ చేస్తున్న నేపథ్యంలో పైసా ఖర్చు లేకుండా ఫేస్‌బుక్, వాట్సాప్‌లను ప్రచారాస్త్రాలుగా మార్చు కుంటున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్, గ్రామాభివృద్ధి గ్రూపులతో పాటు ప్రతి పదిమంది స్నేహితులు కలిస్తే ఒక గ్రూపును ఏర్పాటు చేసుకుంటున్నారు.ప్రతి పార్టీకి ఒక్క గ్రూపు ఉండటమే కాకుండా అనుబంధ సంఘాలు కూడా ప్రత్యేక గ్రూపులను నిర్వహిస్తున్నారు.తాండూరు మండలంలోని జినుగుర్తి గ్రామంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మండపతి శరన్ ముందంజలో ప్రచారంలో ఉన్నారు.అలాగే గ్రామాన్ని వదిలి హైదరాబాద్ వలస వెళ్లి పట్టణంలో ఉన్న ఓటర్లను రప్పించేందుకు సెల్ఫోన్ సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహిస్తున్నారు.మన గుర్తు గుర్తుందా గుర్తుపట్టావా అంటూ సోషల్ మీడియాలో పలకరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.







## పెద్ద అంబర్ పేట్ సర్కిల్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి సభ



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్-05) :
మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతిని పురస్కరించుకుని మహానగరపాలక సంస్థ పెద్ద అంబర్‌పేట్ సర్కిల్? కార్యాలయంలో అధికారులు వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎస్. రవీందర్‌రెడ్డి రోశయ్య చిత్రపట్టానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, అధికారులు కిరణ్, హరికుమార్, కాంగ్రెస్ నాయకులు చామ విజయశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు

▶▶ మండలంలో అనుమతి లేకుండ మధ్యం విక్రయిస్తున్న 9మందిపై కేసులు నమోదు

▶▶ శాంతిభద్రతల నేపథ్యంలో 8 మంది రౌడీ షీటర్లు, గత ఎన్నికల సందర్భంగా కేసులు నమోదుకాబడ్డ 34 మంది తహసిల్దార్ ముందు బైండోవర్

▶▶ బైండోవర్ చేయబడ్డ వారు ఎన్నికల సమయంతో పాటు రాబోవు 6నెలల లోపు నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 2 లక్షల జరిమానా, జైలు

▶▶ మండలంలో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు : కడ్తాల్ సి.ఐ గంగాధర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఉల్లంఘించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కడ్తాల్ సి.ఐ గంగాధర్ హెచ్చరించారు. గ్రామపంచాయతి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లుగావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కోడ్ అమలును ఉల్లంఘిస్తూ మధ్యం విక్రయాలకు పాల్పడుతున్న 9మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8మంది రౌడీషీటర్లు, గత ఎన్నికల సమయంలో కేసులు నమోదుకాబడ్డ 34మందిని కడ్తాల్ తహసీల్ధార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. ఒకవేళ బైండోవర్ చేయబడ్డ వారు ఈ ఎన్నికల సమయంతో పాటు రాబోవు 6 నెలల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినట్లు గుర్తిస్తే వారికి 2లక్షల రూపాయల జరిమానాతో పాటు జైలుకు తరలించడం జరుగుతుందని సి.ఐ గంగాధర్ హెచ్చరించారు. ప్రజలంతా శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు, గ్రామాల ప్రజలంతా ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పోలింగ్ కేంద్రాల్లో అధికారులకు, సిబ్బందికి సహకరించాలని, అల్లర్లు, బెదిరింపులు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. క్రిమినల్ కేసులున్న విద్యార్థులు, ఉద్యోగార్థులు భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కోల్పోతారని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా, అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతను మరింత బలపరిచినట్లు సి.ఐ వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ మద్యం నిల్వ, రవాణా, ఓటర్లకు మద్యం పంపిణీ వంటి ఎన్నికలకోడ్ ఉల్లంఘనలను అడ్డుకునేందుకు ఎఫ్ఎస్‌టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని చెప్పారు. కడ్తాల్ మండలంలో ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీసుశాఖకు సహకరించాలని సి.ఐ గంగాధర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గెలుపుకోసం కృషి చేయాలలి

★మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 04): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు, మండల, గ్రామ నాయకులు, ఇందిరమ్మ కమిటీలు,బూత్, గ్రామ కమిటీలు, మహిళలతో సమావేశమయ్యారు. బేషజాలకు వెళ్లకుండా ఏకాభిప్రాయంతో కలిసికట్టుగా ఉండి అభ్యర్థులకు గెలిపించుకోవాలని సూచించారు. కెఎల్ఆర్‌కు బాచుపల్లిలో కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగతం పలికారు.

★నేదునూరు గ్రామానికి చెందిన గడిగె రాములు 18 వ మెట్టు మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మున్సిపాలిటీ బిల్ కలక్టర్‌పై స్థానికుల ఫిర్యాదు

▶▶ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకోసం లక్షలు వసూలు చేసినట్టు స్థానికుల అరోపన

▶▶ బిల్ కలక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేసిన స్థానికులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : శంషాబాద్ మున్సిపలిటీ పరిధిలోని తొండుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 163 లో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వగా మిగిలిన 24 ప్లాట్లు కబ్జా విషయం తెలిసిందే. అయితే ప్లాట్ల కబ్జా కు 10వ వార్డు లో మున్సిపాలిటీ బిల్ కలక్టర్ గా పని చేస్తున్న రాజశేఖర్ కబ్జా దారులకు సహకరించడమే కాకుండా పెద్ద మొత్తంలో డబ్బు వాసుల్ చేసినట్టు అరోపనలు వినిపిస్తున్నాయి. అమాయక నిరుపేద ప్రజల నుండి ఇందిరమ్మ ఇంటి స్థలం ఇప్పిస్తామని లక్షలు వసూలు చేసిన దలారులకు సహకరించినట్టు స్థానికంగా రాజశేఖర్ పై అరోపనలు వినిపిస్తున్నాయని శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్‌రావు కు స్థానికులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ఇందిరమ్మ కాలనీలో కబ్జాకు గురైన ప్లాంట్లను పరిశీలించిన శంషాబాద్ తహసిల్దార్ రవిందర్ దత్ త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా కబ్జా చేసిన ప్లాట్లకు బిల్ కలక్టర్ సహకరించారని అరోపనలతో స్థానికులు రాజశేఖర్ పై ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మ గంటి అంజయ్య, రాచమల్ల జయసింహ, బాత్కు శ్రీనివాస్, బెదిరిపాటి సుధాకర్, రాచమల్ల రాజు, ఉప్పర అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాడ్గుల సర్పంచ్ బిఆర్ఎస్ మద్ధతు అభ్యర్థినిగా

# జెల్ల అంజమ్మ నామినేషన్





మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 04): మాడ్గుల గ్రామపంచాయతి సర్పంచ్ అభ్యర్థినిగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్ సతీమణి జెల్ల అంజమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన భర్త జెల్ల యాదయ్య గౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్ లతో కలిసి ఆమె మాడ్గుల రైతువేదిక క్లస్టర్ లో నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జెల్ల యాదయ్య గౌడ్ మేజ్ర న్యూస్ తో మాట్లాడుతూ బిఆర్ఎస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీగా జెల్ల అంజమ్మ గురువారం నామినేషన్ తొలి ప్రతిని దాఖలు చేయడం జరిగిందని, శుక్రవారం బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో నామినేషన్ దాఖలుకు హాజరుకానున్నట్లు తెలిపారు.

## తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలు

# ఎల్బీనగర్ జోన్‌కు మార్పు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 04 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి పరిధిలోని చార్మినార్ జోన్ లోకి విలీనం కావడంతో బుధవారం రాత్రి మున్సిపాలిటీకి సంబంధించిన పలు రికార్డులను సర్కిల్ 7 డిప్యూటీ కమీషనర్ మంగ తాయారు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలకు కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లేఖ రాయడంతో తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణకు గురువారం సాయంత్రం సర్కిల్ 7 డిప్యూటీ కమీషనర్ మంగ తాయారు తుర్కయంజాల్ కార్యాలయానికి విచ్చేసి సర్కిల్ ఇంచార్జీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డితో కలిసి హయత్ నగర్ డిప్యూటీ కమీషనర్ వంశీకృష్ణకు మున్సిపాలిటీకి సంబంధించిన రికార్డులను అందజేశారు.

# పడగల్ల బుజ్జమ్మను గెలపిద్దాం...
## గ్రామాన్ని అభివృద్ధి పరుచుకుందాం

● తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ తో పాటు 1వ వార్డు పడగల్ల జ్యోతి, 2వ వార్డు పింజరి ఎగ్బాల్‌లను భారీ మెజార్టీతో గెలపించాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్. జితేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు వార్డులల్లో ఆయన పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల భాగుపడుతుందని తెలియచేశారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి పడగల్ల బుజ్జమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ, వార్డు సభ్యులు పడగల్ల జ్యోతి, పింజరి ఎగ్బాల్, నాయకులు కోహీర్ రవి శంకర్, విద్యాసాగర్, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, శోభరాని, ఎర్ర బాలప్ప, రాము నాయక్, దాసరి నర్సిములు, ముజీప్,నహీంతో పాటు తదితరులు పాల్గోన్నారు.

2వ వార్డు కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అబ్యార్థి ఎగ్బాల్




# టేకుల్‌కోడ్‌లో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం
## అభివృద్ధికి గ్రామస్థుల ఐక్యతో ఏకగ్రీవం

కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 4): కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో టేకుల్‌కోడ్ గ్రామ పంచాయతీ ఏకగ్రీవమైంది. గ్రామస్థుల ఐక్యతతో సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల నుంచి పలువురు సర్పంచ్ స్థానాలకు నామినేషన్‌లను దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి, ఐక్యత దృష్ట్యా నాయకులు పోటీదారులతో చర్చించారు. కాంగ్రెస్ మద్దతుతో బరిలో నిలిచిన చింతకింది రాజును సర్పంచ్‌గా ఎంపిక చేయగా మిగతా వారందరూ నామినేషన్‌లను ఉప సంహరించుకున్నారు. గ్రామంలో 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. సర్పంచ్ స్థానంతో పాటు 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎలాంటి పోటీ లేకుండానే విజయం ఖాయమైంది. ప్రజలతో ముడిపడిన బంధానికి సాక్ష్యంగా ఈ ఎన్నిక నిలుస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. రాజకీయ గొడవలకు బదులు సహకారాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఏకగ్రీవ ఎన్నికతో ఎన్నికల ఖర్చును తగ్గించడంతో పాటు ఏకతాటిపై అభివృద్ధి మార్గాన్ని సృష్టించిందన్నారు. భవిష్యత్తులో ఈ ఐక్యత గ్రామంలో మరిన్ని మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవ ఎన్నిక గ్రామంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి ప్రాధాన్యతతో పాటు గ్రామీణ రాజకీయాల్లో సానుకూల మార్పును సూచిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ మండలంలోని గండ్లెపల్లిలో సిమెంట్ ఫ్యాక్టరీ, టేకుల్‌కోడ్ మీదుగా రైల్వేలైన్ ఏర్పాటుతో గ్రామం అభివృద్ధి వైపు దూసుకువెళ్తుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవమైన సర్పంచ్‌ను గురువారం కొడంగల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, నాయకులు భీమ్‌రెడ్డి, న్యాయవాది వెంకటయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యా నాయక్, తలారి చిన్న సాయప్ప తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండు. బస్వరాజ్, లక్ష్మణ్‌నాయక్, గోవర్ధన్‌రెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్, సామ్యనాయక్, సురేశ్ నాయక్, నర్స్యానాయక్, కుర్వ కిష్టప్ప, మొగులప్ప, రమేశ్, రాథోడ్ శ్రీను పాల్గొన్నారు.



ఏకగ్రీవమైన సర్పంచ్ చింతకింది రాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

# తెలంగాణలో నంబర్ 1 పోలీస్‌స్టేషన్ ఘనత... సీఐ శ్రీనాథ్‌ను సన్మానించిన బొమ్మరాసిపేట



శామిర్ పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్, 4): దేశవ్యాప్తంగా జరిగిన ఉత్తమ పోలీస్‌స్టేషన్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానం, తెలంగాణ రాష్ట్రంలో తొలి స్థానం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్‌ని బొమ్మరాసిపేట గ్రామ ప్రజలు గురువారం ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని సీఐతో పాటు సిబ్బం దికి శాలువాలు కప్పి అభినంద నలు తెలిపారు.గ్రామ అధ్యక్షులు పంబలి అశోక్ మాట్లాడుతూ, సీఐ శ్రీనాథ్ నాయకత్వంలో శామీర్‌పేట స్టేషన్ సామర్థ్యం దేశస్థాయిలో గుర్తింపు పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆయన సేవాభావం, విధి నిర్వహణలో నిబద్ధత గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నాయని అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్తలు ఈ.ఏసుదాసు, యువ నాయకులు ఎన్.మనోహర్ యాదవ్, వాలం టీర్ ఆర్.గణేష్, విద్యార్థి నాయకుడు మామిడి ప్రణయ్ తదితరులు కూడా పాల్గొని స్టేషన్ సాధించిన ఈ విజయాన్ని కొనియాడారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరవుతూ సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో ఘనంగా శ్రీ గురుదత్త జయంతి...



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4): మేడ్చల్ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆలయ ఆవరణలో ఉన్నటువంటి దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలను పలువురు దత్తాత్రేయ స్వామి భక్తబృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజ, అభిషేక కార్యక్రమాల అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని దత్తాత్రేయ స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీ పాద వల్లభ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళపల్లి రమేష్ గుప్తా, మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, కాంగ్రెస్ నాయకుడు పానుగంటి మహేష్, శ్రీపాద వల్లభ ట్రస్టు సభ్యులు నరసింహులు పటేల్, శేఖర్ పటేల్, నర్సింగ్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఓంకార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా..

● ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు
● ఆశయంతో ఉన్నవాడికి అధికారం ఇస్తే అభివృద్ధి చూపిస్తాడు ● ఖమ్మం నాచారం సర్పంచ్ అభ్యర్థి బోయిని శ్రీశైలం



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ సర్పంచ్‌గా ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోయిని శ్రీశైలం తెలిపారు. ఖమ్మం నాచారం గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి గడపగడపకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు హోరాహోరి ప్రచారాలు





తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్, మల్కాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కిషోర్ గౌడ్,పి.నవీన్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చెన్నయ్య వడ్డే హోరహోరిగా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు.అక్క బాగున్నావా,చెల్లి బాగున్నావా, పెద్దమ్మ బాగున్నావా అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజలను కోరుతున్నారు.




# స్థానకంగా ఉండే నాయకులకే పట్టం కట్టండి

● చుట్టపు చూపు నాయకులకు బాయ్ చేయండి ● ప్రజల చర్చలు.

మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04)జనం మనం మనం జనం అంటు ఎన్నికల ముందు ప్రబల్భాలు పలికి తీరా ఎన్నికలలో గెలిచాక నగరాలకు కాపురాలు మార్చేనాయకులకు ఇప్పుడే బుద్ధి చెప్పండంనీ కొందరు గ్రామాలలో ప్రజల చర్చించుకోవడం చర్చనియాంశంగా మారింది.ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చేనాయకులు ప్రజల మనసునన్న మహారాజనీ అలాంటి వారికి స్థానిక సంస్థల ఎన్నికలలో పట్టం కటాలంటూ కొదరు మెదావి వర్గం ప్రజలు ఎక్కడ చూసిన చర్చాంచుకోవడం ప్రజలలో కూడా నేడు రాజకీయా చైతన్యం వచ్చిందనే చెప్పాలి అని కొందరుపేర్కోంటున్నారు.కొందరు నాయకులు తమ చేతుల్లో వైకుంటాన్ని చూపుతూ మేముప్రజల నాయకులము ఎప్పుడు అందుబాటులో ఉంటామంటూ ప్రగల్భాలు పలుకుతూ తీరా గెలిఆచాకా పట్నంకు మకాం మార్చిన దాఖలాలు కొక్కొలు మండలంలో గత ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందాకా నగరాలకు మకాం మర్చి తమ పిల్లలచదువులు ఎట్లా అంటూ ప్రజలకు దూరంగా ఉండడంతో వారు చెట్టు విడిచిన పక్షిలా సమయానికి తమ ప్రజాప్రతినిధి అందుబాటులో ఉండక ఎవ్వరో కాళ్ళ వేళ్ళాపడి తమ పనులు తీర్చుకున్నట్లు కొందరు తెలిపారు.

ఇక ఇప్పటికే కొందరు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్ అభ్యర్థులుగా పోటి చేస్తున్న వారిలో చాలా మంది నగరాలలో కాపురాలు ఉంటున్నారనీ వారి పట్ల కొంత జాగ్రత్త తీసుకోవాలనీ ఓటర్లు చర్చించుకుంటున్నట్లు సమాచారం.ఇక గ్రామ ప్రథమ పౌరుడే గ్రామంలో లేకుంటే ఇక ఆగ్రామానికి దిక్కెవ్వరనీ కొందరుప్రశ్నిస్తున్నారు.ఇక కొన్ని గ్రామాలలో రిజర్వేషన్ పున్యామా అంటూ అధికారం కింది స్థాయి నాయకులకు వస్తే కొందరు పెత్తందారులు డమ్మీ అభ్యర్థులను నిల్పోబెట్టి వారివారి అధికారాలు చెలాయించాలనీ చూస్నూట్లు తెలిసింది అలాంటి వార పట్ల ప్రజలుఓటర్లు జాగ్రత్తగా వ్యవరించి తగిన బుద్ధి చెప్పాలనీ కొందరు ఓటర్లు చర్చించుకోవడం గమనార్హం.



# కాట్రగానితాండ జి.పిలో ఏకగ్రీవమా.. ఎన్నికలా

▶▶ ఇద్దరు సర్పంచ్ ఆశావాహులైన కాంగ్రెస్ నాయకులు, తాండవాసుల సమ్మతితో ఇటీవలే డ్రా ద్వారా సర్పంచ్‌ను ఎన్నుకున్నట్లు సమాచారం

▶▶ యువత ప్రోద్బలంతో సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు చేసిన యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు కాట్రావత్ పవన్‌నాయక్ సతీమణీ అఖిలతో పాటు మరో అభ్యర్థినీ

▶▶ ఈనెల 9లోపు నామినేషన్ ఉపసంహరించుకోకపోతే కాట్రాగానితాండలో ఎన్నికలు తప్పవు అంటున్న స్థానికులు



కాట్రగానితాండ సర్పంచ్ అభ్యర్థినీగా నామినేషన్ దాఖలు చేస్తున్న అఖిలపవన్‌నాయక్



అఖిలపవన్‌నాయక్‌కు మద్ధతుగా కాట్రగానితాండ యువత

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): మాడ్గుల మండలం కాట్రగానితాండ గ్రామపంచాయతిలో సర్పంచ్ అభ్యర్థిత్వానికి ఇద్దరు కాంగ్రెస్ నాయకులైన కాట్రావత్ శంకర్‌నాయక్, నంద్యానాయక్‌లు పోటీపడగా ఇటీవలే మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తాండవాసుల సమ్మతిమేరకు డ్రా ద్వారా నంద్యానాయక్‌ను సర్పంచ్ అభ్యర్థిగా ఖరారు చేశారు. అయితే అదేతాండకు చెందిన కొంతమంది యువకులు, ఇతర పార్టీలకు చెందినవారు కాట్రగానితాండ గ్రామపంచాయతిలో సర్పంచ్ పదవికి తాము కూడ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సామాజికమాధ్యమాల ద్వారా వెల్లడించగా గురువారం కాట్రగానితాండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాట్రావత్ పవన్‌నాయక్ సతీమణి అఖిల స్థానికులు, యువత ప్రోద్భలంతో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా కాట్రగానితాండకే చెందిన కాట్రవత్ సుశీలరాజు సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థినీగా మరో నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఇప్పటికే తాండవాసులు కాట్రగానితాండ గ్రామపంచాయతి సర్పంచ్‌గా నంద్యానాయక్‌ను ఏకగ్రీవం చేసుకున్నట్లు ప్రకటించగా నామినేషన్ల రెండో రోజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్‌నాయక్ సతీమణి అఖిలతో పాటు ఇదే తాండకు చెందిన సుశీలరాజు సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. శుక్రవారం నామినేషన్ల దాఖలుకు తుది గడువు కావడంతో కాట్రాగానితాండ జి.పి ఒకవేళ ఏకగ్రీవం కాకుండ ఎన్నికలు జరుగాల్సి వస్తే సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్‌కు చెందిన కాట్రావత్ శంకర్‌నాయక్, నంద్యానాయక్‌లు సైతం నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల్లో తమ తమ సత్తా చాటుకోవాల్సి వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి

▶▶ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

▶▶ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు



కందుకూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్ 04): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టె నాయక్‌తో సహా 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి జంగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేంవంత్‌రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరుతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. మీర్‌ఖాన్‌పేట్ తలపెట్టిన ఫ్యూచర్ సీటీతో ఈ ప్రాంత భూములు ధరలు పెరగాయని చెప్పారు.కొత్త నగరం ఏర్పాటు వల్ల యువత నిరుద్యోగులకు విద్య,ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కేఎల్ఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం హస్తం పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్, డిల్లీ కృష్ణ,సుధాకర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్గుతాండ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నా

★పల్గుతాండ సర్పంచ్ అభ్యర్థినీగా నామినేషన్ దాఖలు చేసిన జఠావత్ శారదలాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రత్యక్ష ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీచేస్తున్నట్లు పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు జఠావత్ లాలునాయక్ సతీమణి జఠావత్ శారద తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం మొదలు నాగరకర్నూల్ పార్లమెంట్ స్థానం, తెలంగాణ రాష్ట్రం వరకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థిగా పోటిలో ఉన్న తనను పల్గుతాండ సర్పంచ్‌గా గెలిపించాలని ఆమె కోరారు. ఈమేరకు పల్గుతాండ సర్పంచ్ అభ్యర్థినీగా గురువారం జఠావత్ శారద ఆర్కపల్లి క్లస్టర్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో పల్గుతాండ గ్రామపంచాయతిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుచేయించి అభివృద్ధి చేయించడం జరుగుతుందని తెలిపారు.పల్గుతాండ గ్రామపంచాయతి అభివృద్ధిని కాంక్షించి ప్రజలంతా తనను సర్పంచ్‌గా గెలిపించాలని శారదలాలునాయక్ కోరారు.

## పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్స్

# విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలి...

### -జిల్లా సాదరణ ఎన్నికల పరిశీలకులు ఎన్నికల పరిశీలకులు షేక్ యస్మిన్ భాషా





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం ఐ.డి.ఓ.సి సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరులు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు యాస్మిన్ బాష జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జిల్లా లో 594 గ్రామా పంచయతిలకు గాను 98 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరుగుతుందని ,ఎన్నికల నిర్వహణ మొత్తానికి కండ్లు, చెవులు మైక్రోఅబ్జర్వర్లె నని, ఎన్నికల నియమావళి ని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. వికారాబాద్, తాండూర్, కోడంగల్, పరిగి నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, వెబ్ క్యాస్టింగ్ ,పోలింగ్ బూత్ లో ప్రిసైడింగ్ అధికారికరెక్ట్ గా చేస్తున్నారా లేదా వారు చేసే ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ పరిశీలన చేయాలని సూచించారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా బ్యాలట్ బాక్సు ఖాలీగా ఉన్నాయా లేదా చెక్ చేయాలనీ, సీలింగ్ చేస్తున్నారా, లేదా చెక్ చేసుకోవాలని,పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లలు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్‌లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని, విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విదులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు.

# శంభీపూర్ రాజు నేతృత్వంలో... రోడ్డెక్కిన బీఆర్ఎస్

**● జాతీయ రహదారి వద్ద నిరసన సెగ ● చెక్‌పోస్ట్ నుంచి ఇండస్ట్రియల్ వాడ వరకు.. భూ పాలసీ వ్యతిరేక పోరు**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 04):**
జిల్లాలోని మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి ఇండస్ట్రియల్ ఏరియా వరకు జాతీయ రహదారి వెంట గురువారం భారత రాష్ట్ర సమితి నాయకులు భారీ ధర్నా చేపట్టారు. భూ వినియోగ మార్పిడి పేరిట తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ ద్వారా.. పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పార్టీ వర్గాలు ఆరోపించాయి. ఇది ఉపాధి, పరిశ్రమల మనుగడకు గొడ్డలి పెట్టవుతుందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నాయకత్వం వహించగా.. మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఈ నిరసనలో పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ,%ొ% దశాబ్దాల కింద పరిశ్రమల కోసం ప్రభుత్వం కేటాయించిన 9,292 ఎకరాల భూమి ప్రస్తుత విలువ సుమారు రూ.5 లక్షల కోట్లకు పైగా ఉంటుందని, అందులో ఒక్కో ఎకరం విలువ రూ.40 నుంచి 50 కోట్లకు తక్కువ కాదని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూ వినియోగ మార్పు కోసం యజమానులు తీవ్ర ఒత్తిడి తెచ్చినా అంగీకరించలేదని, కాలుష్య నియంత్రణ, ప్రజా ఆరోగ్యం దృష్ట్యా కఠిన నిబంధనలు విధించామని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రిజిస్ట్రేషన్ ధరలపై 100–200 శాతం అధిక ఫీజు చెల్లిస్తేనే రెగ్యులరైజ్ చేస్తామని స్పష్టం చేశామని తెలిపారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను విస్మరించి... భూమి విలువలో కేవలం 30 శాతం ఫీజుతోనే రెగ్యులరైజేషన్ చేస్తామంటూ మంత్రి వర్గ భేటీలో నిర్ణయం తీసుకోవడం అతిపెద్ద భూ కుంభకోణం కోసమేనని మండిపడ్డారు. ఇప్పటికే ముఖ్యమంత్రి అనుచరులు, అధికార పార్టీ పెద్దల బంధువులు ఈ భూములపై రహస్య ఒప్పందాలు చేసుకొని ఉంటారన్న అనుమానాలు బలంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నగరంలో పేదల ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రులు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, ఆటస్థలాలు, చివరికి స్మశానాలకు సైతం స్థలాలు లేని దారుణ పరిస్థితుల్లో.. ప్రజా ఆస్తులను నేతల లబ్ధి కోసం



ధారాదత్తం చేస్తామనడం తీవ్ర అన్యాయమన్నారు.

ధర్నాలో జిల్లా నాయకులు, స్థానిక బీఆర్ఎస్ నేతలు, బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. నిరసన ఉధృతంగా సాగడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించగా, పోలీసులు అప్రమత్తమై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

ధర్నా అనంతరం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీని తక్షణమే రద్దు చేయాలని, పరిశ్రమలకు కేటాయించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజా ఉపయోగ అభివృద్ధి పనులకు వినియోగించాలని, లేదంటే బహిరంగ వేలం ద్వారా అమ్మి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేయాలని కోరుతూ, ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పిస్తామని శంబిపూర్ రాజు ప్రకటించారు. తమ ఉద్యమం న్యాయపరంగా, జాతీయ స్థాయిలోనూ కొనసాగుతుందని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

# ఓటు చోరీపై మేడ్చల్‌లో కాంగ్రెస్ సమరభేరి - వజ్రేష్ యాదవ్

**● గ్రేటర్ వార్డుల విభజనకు ముందు కాంగ్రెస్ పటిష్ఠతే లక్ష్యం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 04):** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా మేడ్చల్ నియోజకవర్గంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కమిటీల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో జిల్లాలోని బొడుప్పల్‌లో ఆయన నివాసంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గురువారం కార్యాచరణను ఖరారు చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. డిసెంబర్ 08 నాటికి ప్రతి మండలంలో కనీసం 10,000 సంతకాలను ఓటు చోరీకి వ్యతిరేకంగా సేకరించాలని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ ఉద్యమాన్ని బస్తీ, వార్డు స్థాయికి విస్తరించాలని, తెలంగాణ మహిళా కాంగ్రెస్, అలాగే తెలంగాణ యూత్ కాంగ్రెస్ విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో లబ్ధిదారుల ఎంపిక బాధ్యత పూర్తిగా ఇందిరమ్మ వార్డు కమిటీలదేనని ఆయన స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు ప్రతి వార్డులో ఇంటింటా పర్యటించి అర్హులను ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, వివక్ష లేకుండా గుర్తించి జాబితా సిద్ధం చేయాలని, పేద, నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనమైన స్థానిక సంస్థల వార్డుల పునర్విభజన ప్రక్రియ జనవరి 2026 నాటికి ముగియనుందని పేర్కొన్న ఆయన, అనంతరం నవవిభజిత వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పార్టీ నిర్మాణంలో క్రియాశీల పాత్ర ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు.

ఈ సమావేశంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ప్రాంతీయ రవాణా సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, అలాగే జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్ప రామారావు, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్‌కేసర్ మాజీ అధ్యక్షులు కర్రె రాజేష్, ఏ–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బీ–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, ఎల్లంపేట మాజీ అధ్యక్షులు వైస్ గౌడ్, కీసర మండల మాజీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు పరిరక్షణ, ఓటు చోరీ నిర్మూలన కోసం చేపడుతున్న ఈ కార్యాచరణ ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కాక, పార్టీ బలోపేతానికి కీలకంగా నిలుస్తుందని వజ్రేష్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే ఉద్యమ ఫలితాలు నియోజకవర్గ స్థాయిలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు.

# సంజీవ స్వామి ఉత్సవాలలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):**
దోమ మండలపరిధిలోని దొంగఎంకేపల్లి గ్రామంలో సంజీవ స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని,స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):** దోమ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఇటీవల ఉచిత ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ఎస్సీ, ఎస్టి వారు కుల ధ్రువీకరణ పత్రాలను దోమ మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలో అందజేయాలని హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం సమర్పించకపోతే ఉచిత గ్యాస్ కనెక్షన్ రద్దవుతుందని తెలిపారు.

# పీరంపల్లి గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపించండి

**● గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా... ● పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెద్దింటి గురువర ప్రసాదరావు**



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): పీరంపల్లి గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపించాలని పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెద్దింటి గురువర ప్రసాదరావు విన్నవించారు. తమకు ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేసి చూపిస్తానని వీరంపల్లి పేర్కొన్నారు. ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడని ఆశయంతో ఉన్నవాడికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలిపారు. ఇన్నాళ్లు గ్రామంలో పాలించిన నాయకుల తీరు గ్రామ ప్రజలందరికి తెలిసిన విషయమేనని అన్నారు. యువకుడైన తమకు అవకాశం ఇస్తే గ్రామంలో ప్రశాంత వాతావరణంలో పాలన కొనసాగిస్తానని అన్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు.

# నేడు పెద్దేముల్‌లో మాణిక్యప్రభు జాతర

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెండర్ 04):** నేడు (శుక్రవారం) పెద్దేముల్ మండల కేంద్రంలో మాణిక్యప్రభు జాతర నిర్వహించటం జరుగుతుందని, మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని జాతరను విజయవంతం చేయాలని భక్తుడు కొండూర్ మాణిక్యప్రభు గురువారం తెలియచేశారు. ఉదయం 10 నుండి 12 గంటల వరకు పూజ కార్యక్రమం, అనంతరం భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.



:పెద్దేముల్‌లో పూజలు అందుకుంటున్న మాణిక్య ప్రభు



మాణిక్య ప్రభు దేవాలయం

## అలీకోల్ తాండాని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా : సర్పంచ్ అభ్యర్థి పాత్లావత్ రవీందర్ నాయక్



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : శంషాబాద్ మండల సర్పంచ్ ఎన్నకల ప్రచార పర్వంలో దూకుడు పెంచారు అభ్యర్థులు. ఎవరికి వారు తమ తమ వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నమై ప్రజల్లోకి వెళుతున్నారు. అల్లికోల్ తండా గ్రామ పంచాయతీ ఎర్పడి రెండవ దఫా ఎన్నికలు జరుపుకుంటున్నారు. ఈ పంచాయతీలో ఎమ్లానాయక్, పాత్లావత్ రవీందర్ నాయక్ ఇద్దరు అభ్యర్థులు పోటీపడుతున్నారు. అల్లికోల్ తండా అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో పాత్లావత్ రవీందర్ నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

# చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

▶▶ పట్టించుకునేవారు లేక జి.పి పరిధిలోని విఠాయిపల్లికి నేటికి సరైన రోడ్డు లేదు ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో గ్రామపంచాయతిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లమంజూరు, కాలనీల్లో సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులు పూర్తిచేస్తాం : చంద్రాయన్‌పల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి మొదలు నేటి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటుకాబడ్డ చంద్రాయన్‌పల్లిలో దశాబ్ధాల కాలంగా పట్టించుకునేవారు లేక ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా జి.పి పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి నేటికి సరైన రోడ్డు వసతి లేదని చంద్రాయన్‌పల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సాధారణ ఎన్నికల్లో గ్రామాభివృద్ధిని, ప్రజాసమస్యల పరిష్కారాన్ని కాంక్షించి తాను సర్పంచ్ అభ్యర్థినీగా పోటీచేస్తున్నట్లు, ప్రజలంతా ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈమేరకు తన భర్త ఆమనగంటి రమేష్‌రెడ్డి, ప్రతిపాధకుడు గడుసు దాసుతో కలిసి కలకొండ రైతువేదికలో గురువారం చంద్రాయన్‌పల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీగా రాధరమేష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనను ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతిలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించి, కాలనీలలో అవసరమైన చోట్ల సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలు చేపడ్తామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చంద్రాయన్‌పల్లి గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని రాధరమేష్‌రెడ్డి వివరించారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ నుండి తొలగించి ఎల్బీనగర్ జోన్‌లో కలపాలని బీజేపీ రాస్తారోకో



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 04 ) :తుర్కయంజాల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతుందని తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ నుండి ఉపసంహరించి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని గురువారం తుర్కయంజాల్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపెందుతూ రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. చార్మినార్ జోన్ కు ఆనుకొని ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీ ఎల్బీనగర్ జోన్ లో కలపడం, ఎల్బీనగర్ నియోజవర్గానికి అనుకొని ఉన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడం విడ్డూరంగా ఉందని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడంతో మున్సిపాలిటీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నిద్ర మత్తును వీడి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి జీవో ను సరిచేసి తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి కొంద్రు పురుషోత్తం,తుర్కయంజాల్ సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, కరాడి అనీల్ కుమార్, మైలారం బాబు, శ్రీకాంత్ రెడ్డి, నందగిరి సురేష్, కొలన్ రవీందర్ రెడ్డి, గుండా కృష్ణ, నాగరాజు, మల్లెల రమేష్, శ్రీనివాస్,విశాల్ గౌడ్, కుంభం శివకుమార్, దాసు తదితరులు పాల్గొన్నారు.



# కంసాన్పల్లి నిందితులను కఠినంగా శిక్షించాలి

**- అధికార మధంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెచ్చిపోతున్నారు - బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**




శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : పంచాయతీ ఎన్నికల్లో అవినీతికి ఆస్కారమేర్పడకుండా శంషాబాద్ డీసీపీ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందిని వేరే చోటికి మార్చి వేరే డీసీపీ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందిని ఇక్కడ నియమించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. కంసాన్పల్లి సంఘటన తగువిధంగా స్పందించాలని కోరుతూ ఆయన తన పార్టీ ఉన్నత జిల్లా స్థాయి నాయకులతో కలిసి శంషాబాద్ లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ కార్యాలయం వెలుపల ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాజ్భూపాల్ గౌడ్ మాట్లాడారు... అధికార పార్టీ మదంతో కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో రెచ్చిపోతున్నారన్నారు వారికి పోలీసులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే క్యాడర్ నాయకులు కూడా సహకరిస్తురన్న అహంకారంతో విచ్చలవిడిగా గ్రామీణ ప్రజలపై ఎన్నికల్లో పోటీ చేయొద్దని బెదిరింపులకు పాల్పడుతున్నారని అలాంటి బెదిరింపులకు భయపడే కంసాన్పల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్త భయంతో ఆత్మహత్యకు చేసుకున్నాడా లేకపోతే ఏవైనా దాడి చేసి చంపారా అన్న విషయం తెలియకుండానే దుర్మరణం చెందాడని ఆవేదన చెందాడు ఆ సంఘటనపై పోలీసులు వెంటనే స్పందించి బాధితులకు సరైన న్యాయం చేయకపోతే ఈ పంచాయతీ ఎన్నికలు ముగిసిపోగానే మరుసటిరోజే అన్ని పోలీస్ స్టేషన్ల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాజగోపాల్ గౌడ్ హెచ్చరించారు ఏది ఏమైనా బాధితులకు న్యాయం జరిపే వరకు భారతీయ జనతా పార్టీ అందుబాటులో ఉండి పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తోకల శ్రీనివాసరెడ్డి అందె బాబయ్య శ్రీపాల్ రెడ్డి మహేందర్ మల్లారెడ్డి శ్రీధర్ నందకిషోర్ అందె శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకుని పోవాలి : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : శంషాబాద్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు నిర్వహించారు. రాబోయే సర్పంచ్ ఎలక్షన్లలో అనుసరించవలసిన ఎన్నికల వ్యూహాలు పార్టీ నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పోషించాల్సిన పాత్ర స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మన ప్రభుత్వ హయాంలో అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనిసూచించారు. ఓటర్లను కలుసుకోవడం ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటినీ సందర్శించి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.

## గుట్టం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇరనీ జంగయ్యను ఆదరించండి..

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:4): మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇరానీ జంగయ్య ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో నన్ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పరంగ ఎన్ని పథకాలు గ్రామము లో నీ అన్ని వర్గాల పేద కుటుంబాలకు, ప్రతి ఇంటికి అందేలా కృషిచేస్తానని ఆయన అన్నారు. అలాగే మనగ్రమాములో ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీటి కోసం కృషి చేస్తానని తెలిపారు. గ్రామములో బి సి కాలని, ఎస్ సి కాలనీలలో సి సి రోడ్లు కొన్ని దెబ్బతిన్నాయని వాటితోపాటు కొత్తరొడ్లు వేస్తానని జంగయ్య తెలిపారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్ బి నగర్ జోన్‌లో కలపడంతో కాంగ్రెస్ నేతల సంబరాలు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 04 ) : తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను చార్మినార్ జోన్ నుంచి తొలగించి ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం తుర్కయంజాల్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా లో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోషిక ఐలయ్య, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్ , సామ భీమ్ రెడ్డి, కాకుమాను సునీల్, మర్రి మహేందర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, మేతరి దర్శన్, బొక్క రవీందర్ రెడ్డి, మర్రి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో పట్నం కుటుంబం ఆధ్వర్యంలో

# ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి పూజ

● పూజలో పాల్గొన్న పట్నం దంపతులు, కుమారుడు ● పెద్ద సంఖ్యలో హాజరైన నేతలు, పలువురు

తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తాండూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నాడు జరిగిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం అంగరంగ వైభావంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి ఐన వికారాబాద్ జిల్లా మాజీ జడ్పీ చెర్మన్ సునీత మహేందర్ రెడ్డి వారి కుమారుడై న రినీష్ రెడ్డిలు పూజలో పాల్గొన్నారు.

ఈ పూజ కార్యక్రమం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా పట్నం కుటుంబం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు దారాసింగ్, నేతలు రవి గౌడ్, రాజు గౌడ్, పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, రాకేష్, కోహిర్ శ్రీనివాస్ యాదవ్, గడ్డల రవీందర్, మాజీ కౌన్సిలర్స్ శ్రీమతి పర్మిళ రవీందర్, నర్మదా దేవి. శోభ రాణి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పూజలో పాల్గొన్న పట్నం దంపతులు.

## సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... : సిఐ రఘు రాములు

**ధారూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 4):** సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిసిఐ రఘు రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు, తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో చేపట్టిన "ఫ్రాడ్ క ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచనల మేరకు ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘు రాములు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, సైబర్ మోసం జరిగిన వెంటనే అప్రమత్తమై నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయడం, సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు




చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. తద్వారా నిధులను నిలిపివేసేందుకు ఉపకరించే గోల్డెన్ అవర్, పి.ఓ. హెచ్.గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ముగింపులో, సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, ఎటువంటి మోసాలకు గురికాబోమని విద్యార్థులు మరియు కళాశాల సిబ్బందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ ఎస్ఐ రాఘువేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలి

## యూసఫ్‌గూడ సర్కిల్ అధికారులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదేశాలు

**జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:** జీహెచ్ఎంసీ యూసఫ్‌గూడ సర్కిల్-19 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి నేతృత్వంలో గురువారం విభాగాల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజల నుండి వస్తున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. **సమావేశంలో పాల్గొన్న విభాగాలు:** ఈ సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, మలేరియా, యూసీడీ, యూబీడీ , స్ట్రీట్‌లైట్, టౌన్ ప్లానింగ్, రాంకీ వంటి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. తమ తమ శాఖలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, పెండింగ్ పనులు, మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అధికారులు వివరాలను తెలియజేశారు.

ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచనలు: ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లా డుతూ ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పిం చడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా: రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్‌లైట్స్, పబ్లిక్ హెల్త్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి స్పష్టమైన సమయపట్టిక రూపొందించాలి. ప్రజలకు కనుబడే విధంగా పనిచేస్తూ, పారదర్శకత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):** దోమ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాలి శివకుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించాలి...

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణలో పంచాయతీ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం కుల్కచర్ల గ్రామపంచాయతిలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అప్రమత్తంగా ఉండి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల ఎవరూ అలసత్వం వహించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవ డంతో పాటు అవసరమైతే ఎన్నికల నియమావళి ప్రకారం సస్పెండ్ సైతం చేస్తారని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీ అధికారి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డితో సీక్రెట్ మాటల, మతాలబు ఏమిటీ ...?

● వివిఎచ్ఎస్ పాఠశాల మేనిజ్మెంట్ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక భేటీ

● పట్నం దగ్గరకు వచ్చిన వారు రక రకల చర్చ

**తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 4):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డికి చెందిన తాండూరులో గల తన సొంత నివాసంలో గురువారం నాడు ఉదయం కొన్ని ఆసక్తి కరమైన సంఘటనలు జరిగాయి. తాండూరు టౌన్‌లోని వివి ఎచ్ ఎస్ పాఠశాల దగ్గర గల ప్రభుత్వస్థలంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను అధికారులు నిలిపి వేశారు. దింతో అఘామేఘాల మేరకు ఆ పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీకి చెందిన ప్రతినిధులు తాండూరులో గల పట్నం నివాసానికి చేరుకున్నారు. ఉదయం పూట అప్పటికే కొందరు నేతలు మరికొందరు జర్నలిస్ట్ లు పట్నం నివాసం దగ్గర ఉన్నారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం కు పట్నం చెప్పడంతో అక్కడకు వచ్చారు. మహేందర్ రెడ్డి వచ్చి రాగానే బయటహాల్‌లో కూర్చొని అందరిని మర్యాదపూర్వకంగా పలకరించారు. పాఠశాల కు చెందిన ప్రతినిధులు లోన ఉన్న ప్రత్యేక గదిలోకి వెళ్లడం, ప్రభుత్వచీఫ్ విఫ్ కూడా ఆ గదిలోకి వెళ్లి వారి తోని గంట వరకు చర్చలు చేశారు. బయటకు రాగానే కొందరు మాట్లాడడానికి ఆగుమన్న పూజ ఉన్నది అని వెళ్లిపోయారు. అక్కడ ఉన్న వారు మహేందర్ రెడ్డి కి ఎంతో అనుభవం ఉన్న ఇలా చేయడం ఏమిటీ అని పేర్కొన్నారు. బయటకొందరు ఉన్న జర్నలిస్ట్ లు అన్నీ గమనిస్తున్న కూడా లోన గదిలో వారిలో చర్చలు జరుపడం, కొందరు బ్రోకర్స్ నేతలు మధ్య వర్తిత్వం వహించడం ఏమిటీ అని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

# ఎన్నికలు ప్రశాంతంగా జరుపండి - స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:

( డి షంబరు:4): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో గురువారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని గ్రామాల లో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్, తన సిబ్బందితో పెట్రోలింగ్ చేశారు. ప్రతి గ్రామములో నీ అభ్యర్థులతో కలసి పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. గురువారం నాడు ఉదయం గుబ్బం పల్లి లో ఎస్ ఐ విజయ్ గ్రామంలో నీ గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈ ఎన్నికలలో ఎవ్వరైనా అలజడి సృష్టించిన వారి నీ అదుపులోకి తీసుకుని చట్టరీత్య చర్య లు తుసుకుంటామని ఎస్ ఐ విజయ్ తెలిపారు.

## కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిన ఆర్కపల్లి మాజీ ఉపసర్పంచ్

▶▶ బిఆర్ఎస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఉపసర్పంచ్ సతీమణిని ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాచారపు బిక్కుగౌడ్ గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరినట్లు మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు కడ్తాల్‌లో మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సమక్షంలో తనతో పాటు కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏ.పి జంగయ్య, పల్గుతాండ మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, బిఆర్ఎస్ ఆర్కపల్లి గ్రామాధ్యక్షులు షేక్ జమీల్, నాయకులతో కలిసి బిక్కుగౌడ్ బిఆర్ఎస్‌లో చేరినట్లు మాజీ ఎంపిపి వివరించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన బిక్కుగౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే గులాభి కాండువా కప్పి సాధరంగా బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బిక్కుగౌడ్ సతీమణి యాచారపు శిరీషను ఆర్కపల్లి బిఆర్ఎస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీగా మాజీ ఎమ్మెల్యే ప్రకటించడం జరిగిందని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ బిక్కుగౌడ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు బిఆర్ఎస్‌లోనే కొనసాగుతానని పేర్కొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోలు నీలయ్య, షేక్ గౌస్‌మియా, షేక్ ఉస్మాన్, యాచారపు జంగయ్య, సీత శివ, యాచారపు శ్రీనివాస్ గౌడ్, శిరసవాడ సురేష్ , యాచారపు మహేష్, ఏర్పుల నాగేష్ , ఉద్యమ గాయకుడు కర్నాటి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారని మాజీ ఎంపిపి వెల్లడించారు.

## శంషాబాద్ అన్ని పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ఖాయం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్





శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) : పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి కోటేశ్వర గౌడ్ కు మద్దతుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్లు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి వేగవంతం అయింది. గ్రామ పంచాయతీలు బలోపేతానికి అన్ని పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. పాలమాకుల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీ కోటేశ్వర్ గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ సానం శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సంజయ్ యాదవ్, అక్రమ్, శ్రీధర్, బొబ్బిలి శేఖర్, బొబ్బిలి ఉమా, దయానంద్, గండిగూడ మహేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ లో ఊపందుకున్న నామినేషన్లు రెండవ రోజు 28 సర్పంచ్, 185 వార్డులకు నామినేషన్లు

### నేటితో ముగినున్న నామినేషన్ల స్వీకరణ





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్–04) : అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు రెండవ రోజు అటహాసంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. అబ్దుల్లాపూర్ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్అభ్యర్థులు, 62 మంది వార్డు మెంబర్ల? అభ్యర్థులు, బాటసింగారం క్లస్టర్ పరిధిలో 06 సర్పంచ్అభ్యర్థులు, 36 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, బండరావిరాల క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 24 వార్డు మెంబర్ల అభ్యర్థులు, అనాజ్‌పూర్ క్లస్టర్ పరిధిలో 10 సర్పంచ్ అభ్యర్థులు , 33 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, లష్కర్?గూడ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 30 మంది వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలు అయ్యాయి. రెండవ రోజు 14 గ్రామాలకు గాను 28 మంది సర్పంచ్? అభ్యర్థులు, 134 వార్డులకు గాను 185 మంది వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు వెల్ల?డించారు. కాగా నేడు నామినేషన్లు చివరి రోజు కావడంతో సర్పంచ్?లకు, వార్డులకు భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలున్నాయి. చివరి రోజు శుక్రవారం కావడంతో ఇది వరకే అభ్యర్థులు ఒక్కొ సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థులు మరో సెట్ దాఖలు చేసి అవకాశం ఉంది. కాగా చివరి రోజున భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అందుకు తగిన ఏర్పాటు చేశారు.

## జిల్లేడు లో జోరుగాఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ..

- ప్రజా ప్రభుత్వంలో జోరుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- గ్రామములోని నిరుపేదల సొంతింటి కల సాకారం
- గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బేక్కం శశిధర్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శంబరు:4): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు. గురువారం నాడు ఉదయం మద్దూరు సునీత, యాదయ్య లు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ కు గ్రామ యువ నాయకులు బెక్కము శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్లాబ్ కు పూజలు నిర్వహించారు అని బెక్కం శశిధర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎదిరిచుస్తున్న నిరుపేద కుటుంబాలకు మన ప్రజాపాలన లో సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వం లో నెరవేరిందని ఆయన అన్నారు. మన రథా సారథి ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగి తిరాలని ఆయన పట్టుదలతో తీసుకున్నాడని శశిధర్ అన్నారు. మన స్థానిక ఎమ్మెల్యే శంకరన్న చొరవతో ఈ గ్రామములో ఎంత మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని ఆయన అన్నారు. గ్రామంలో అన్నివర్గాల నిరుపేదలకు రెండవ దఫా లో మంజూరీ తీసుకొచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసుల సత్తయ్య, ఏళ్ళేస్వర్, బాలయ్య, కిష్టయ్య, కావలి వెంకటేశ్, చించెటి ప్రభాకర్ దోమ భరత్ గడ్డమీద రాములు ( ఎన్ టి రామారావు), కుమార్, పొట్టి శ్రీను మద్దూరి యాదయ్య, కావలి ప్రభాకర్, చిట్యాల జంగయ్య, సతీశ్, మహేశ్, రాములు, గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా దీక్షలు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్– 04) : పెద్ద అంబర్ పేట్ సర్వేనంబర్ 292లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఎస్టీపీ ప్లాంట్ పనులు నిలిపివేసి ఇతర ప్రాంతంలోకి తరలించాలని నేతలు, పలు కాలనీవాసులు గురువారం దీక్షలు నిర్వహించారు. ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్లాంట్ నిర్మాణం చేసే ప్రాంతంలో టెంట్ ఏర్పాటు చేసి నిరహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా నాయకులు, కాలనీవాసులు మాట్లాడుతూ ... కాలనీల సమీపంలో జనావాసాల నడుమ సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం చేయడం ద్వారా తమకు ఇబ్బందులు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల సమీపంలో కాకుండా దూర ప్రాంతంలో నిర్మాణం చేస్తే తమకు ఏలాంటి అభ్యంతరం లేదని.. ప్రభుత్వం తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్లాంట్?ను మరో చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్షలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, నాయకులు సిద్దంకి కృష్ణారెడ్డి, దండెం రాజశేఖర్?రెడ్డి, దండెం రాంరెడ్డి, బాటసింగారం బ్యాంక్ డైరెక్టర్ గంట శ్రీనివాస్? రెడ్డి, మరియల రాజు, దాసరి నర్సింగ్? రావు, అయ్యప్పరెడ్డి, అబికా నగర్, పోలీస్ కాలనీ, దయకర్ రెడ్డి కాలనీ, స్వగృహ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నంది వనపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఒంగురు రాజు



యాచారం, మేజర్ న్యూస్ : (డిసెంబర్ 4) : యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడు ఒంగురు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం రోజు రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని నంది వనపర్తి గ్రామ శాఖ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి నూతనంగా పలువురు చేరారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటు పడాలని, స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, సీనియర్ నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి, ఐలపురం నర్సిరెడ్డి, నందివనపర్తి మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చందు, నాయకులు కొండపురం జంగయ్య, గౌర శేఖర్, నిట్టి బీరప్ప, సత్యనారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్మార్గంతోనే దైవానుగ్రహం బార్ అసోసియేషన్అధ్యక్షులు యాదిలాల్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబరు04) సన్మార్గం తోనే దైవానుగ్రహం సాధ్యమవుతుందని ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ చెప్పారు.కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో గురువారం గురు స్వామి, న్యాయవాది బద్రి పల్లి మధు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ ను ఘనంగా నిర్వహించారు. పడి పూజలో యాదిలాల్ పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు . గురు స్వాములు నర్సింగ్ రావు,, ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో చేసిన అయ్యప్ప భక్తుల గీతాలాప నలు ,భజనలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా యాది లాల్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కాంక్షించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చనాయక్ , పిఎసిఎస్ డైరెక్టర్ జోగు వీరయ్య , న్యాయవాదులు ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీను, గణేష్, గిరి, వెంకటేష్, సర్దార్ ,శ్రీశైలం ,జగన్ ,మల్లేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# బడంగ్ పేట్‌ను చార్మినార్ జోన్‌కు పంపడం...ఉద్దేశపూర్వకంగా వివక్ష

**"ప్రజాపాలన తో ప్రజలను దూరం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం"**

**బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను జిహెచ్ఎంసిలో విలీనం ఎందుకు...?**

**"బీఆర్ఎస్ అధ్యక్షుడు తో పలువురు తీవ్ర ఆగ్రహం.."**

**"అఖిలపక్ష పార్టీలు, నాయకులు ఏకమై బడంగ్ పేట్ ను కాపాడుకుందాం... రామ్ రెడ్డి పిలుపు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): బడంగ్ పేట్ ప్రజల అభివృద్ధి, అవసరాలు, భౌగోళిక వాస్తవాలు ఏవి చూడకుండా.. ఇలా దూర ప్రాంతపు పరిపాలనలో కలపడం మేమెప్పటికి అంగీకరించం, అని బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు మండిపడారు.
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 11 సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా, 6 సంవత్సరాల క్రితం కార్పొరేషన్‌గా స్థాపించబడిన బడంగ్‌పేట్, అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్న కీలక దశలో ఉండగా%ొ% ఇప్పుడు జిహెచ్ఎంసి లో బలవంతపు విలీనం చేయాలనే ప్రభుత్వ యత్నాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.
ప్రజాపాలన పేరుతో ప్రజలను దూరం చేసే కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట కార్పొరేషన్‌ను ప్రజలకు మరింత దూరం చేస్తున్న విధానం ఏమిటని రామ్‌రెడ్డి సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు...?
మీర్ పేట్, తుక్కుగూడల వంటి కార్పొరేషన్లను ఎల్బీనగర్ జోన్‌లో కలుపుతూనే పక్కనే ఉన్న బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌లోకి నెట్టడం పూర్తిగా అన్యాయం అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.
బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌కు పంపడం ఉద్దేశపూర్వక వివక్ష చూపెడుతున్నారని అన్నారు. బడంగ్‌పేట్ ప్రజల అభివృద్ధి, అవసరాలు, భౌగోళిక వాస్తవాలు ఏవీ చూడకుండా%ొ% ఇలా దూర ప్రాంతపు పరిపాలనలో కలపడం మేమెప్పటికీ అంగీకరించం, అని ముక్తకంఠంతో రామ్ రెడ్డి మండిపడ్డారు. అఖిలపక్ష పార్టీలు,నాయకులు బడంగ్పేట్ ప్రజలందరూ
పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఉద్యమం చేసి తెలంగాణ తెచ్చుకున్నట్లు బడంగ్ పేట్ ను పోరాడే సమయం ఇదేని రండి..రారండి అని పిలుపునిచ్చారు. 60%-%70 కోట్లు ఆదాయం వచ్చే బడంగ్‌పేట్‌కు 10 కోట్లు కూడా దక్కవు నీ రామ్ రెడ్డి అన్నారు.
ప్రతీ ఏడాది 60 నుంచి 70 కోట్లు ఆదాయం వచ్చే బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేస్తే,మన ప్రాంతానికి 10 కోట్లు కూడా ఖర్చవ్వని దుస్థితి రానుంది. ఇది ప్రజల అభివృద్ధి నాశనం చేసే నిర్ణయం, అని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎల్బీనగర్ జోన్‌లో కలపేంతవరకు ప్రజా పోరాటం ఆగదు అని అఖిలపక్ష నాయకులకు బడంగ్ పేట్ ప్రజలందరికీ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. విలినం చేయాలనుకుంటే కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలను నూతన జోన్ గా ప్రకటించాలని, నియోజకవర్గ ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం తో బడంగ్ పేట్ ప్రజల తరఫున ఆయన పేర్కొన్నారు.
చార్మినార్ జోన్ కలయికను రద్దు చేసేంతవరకు ప్రజా పోరాటాన్ని బీఆర్ఎస్ మరింత తీవ్రం చేస్తుందని రామిడి రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగు రామిరెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి,వంగేటి లక్ష్మారెడ్డి, టి. శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ జోన్ విలీనం రద్దు చేయాలి.. అందెల శ్రీరాములు డిమాండ్

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసీలో విలీనం చేస్తూ, అందులో భాగంగా బడంగ్‌పేట్, ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీలను సౌత్ జోన్..చార్మినార్ జోన్‌కు జత చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విలీనం మొదటి నుంచే బీజేపీకి వ్యతిరేకం%ొ% అయినా ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోలేదు అన్నారు. మహేశ్వరం బీజేపీ కార్యాలయంలో విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేసిన శ్రీరాములు మాట్లాడుతూ...
అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో కలపకూడదని బీజేపీ నిరంతరం చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రాంతాల భవిష్యత్తుపై పెద్ద ప్రభావం చూపే విధంగా నిర్ణయం తీసుకుందని ఆక్షేపించారు.
మన ప్రాంతాలను చార్మినార్ జోన్‌లో చేర్చడం "ఆడంబరంగా కనిపించినా ప్రజలకు అన్యాయం చేసే చర్య" అని ఆయన వ్యాఖ్యానించారు. పాతబస్తీ మాదిరిగా భిన్న పరిపాలనా, రాజకీయ ఒత్తిడులు ఉండే ప్రాంతంతో మన ప్రాంతాలను వర్తించటం సరికాదని అభిప్రాయపడ్డారు. మన ప్రాంత భద్రత, అభివృద్ధికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం ముఖ్యమంత్రి వెంటనే మార్చుకోవాలని పేర్కొన్నారు.
పాత నగరంలోని పరిస్థితులను మళ్లీ మన ప్రాంతాలపై మోపాలని ఈ నిర్ణయం సూచిస్తోందినీ తెలిపారు.శాంతియుతంగా జీవిస్తున్న ప్రజలు ఏ రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి విలీనంలోకి నెట్టబడుతున్నారనీ సూటిగా ప్రశ్నించారు...?
ఈ విలీనం వల్ల పరిపాలన దూరం అవుతుంది, అభివృద్ధి మందగిస్తుంది, ప్రజలకు సేవలు అందే విధానం క్లిష్టమవుతుంది అని అందెల హెచ్చరించారు.



స్థానిక నాయకులు, బడెంపేట ప్రజలు నిశ్శబ్దం ఎందుకు చేస్తున్నారని, శ్రీరాములు సూటిగా వ్యాఖ్యానిస్తూ..
స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ నిర్ణయంపై స్పందించకపోవడం సమంజసం కాదన్నారు.ప్రజల మద్దతుతో గెలిచిన నాయకులు ప్రజల అభిప్రాయాన్ని వినకపోవడం విచారకరం. మంత్రి పదవి, రాజకీయ లాభం కంటే ప్రజల ప్రయోజనాలు ముఖ్యం అని ఆయన మండిపడ్డారు.ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదు అని హెచ్చరించారు.ఈ ప్రాంత ప్రజలందరూ ఒకే మాటగా నిలువాలి. పార్టీలకు అతీతంగా ప్రజానుకూల నిర్ణయం రావాలి. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో భారీ ప్రజా ఉద్యమం ప్రారంభిస్తాం, అని శ్రీరాములు పేర్కొన్నారు.మన ప్రాంత పరిపాలనా హక్కులు, అభివృద్ధి అవకాశాలు సమృద్ధిగా ఉండేలా పోరాడతామని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు స్పష్టం చేశారు.

## బడంగ్ పేట్ ప్రాంతాన్ని మజ్లిస్ అధీనంలోకి నెట్టే కుట్ర...- "ప్రజా ద్రోహం చేస్తున్న ప్రభుత్వం బీజేపీ నేత కోలన్ శంకర్ రెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త పరిపాలన పునర్విభజన నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర నేత, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. బడంగ్‌పేట్, ఆదిభట్ల, శంషాబాద్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీలను చార్మినార్ సర్కిల్ పరిధిలోకి చేర్చడం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న చర్య అని ఆయన ఆరోపించారు.
ఈ ప్రాంతాలను మజ్లిస్ ఆధీనంలోకి నెట్టే కుట్ర అని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎం చేతుల్లో కలిసి మన ప్రాంతాలను మజ్లిస్ ప్రభావంలోకి నెట్టడానికే ఈ విలీన నిర్ణయం తీసుకున్నారు. ఇది పరిపాలన పేరుతో జరుగుతున్న రాజకీయ లాభాల పథకం తప్ప మరేమీ కాదని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.
ఎల్బీనగర్ సర్కిల్ నుంచే మన ప్రాంతాలకు అభివృద్ధి వచ్చింది, గతంలో ఎల్బీనగర్ పరిధిలో మహేశ్వరం, ఎల్బీనగర్ అసెంబ్లీలు ఉండేవని, అందువల్ల ఈ ప్రాంతాలకు సమర్థవంతమైన పరిపాలన, అభివృద్ధి కుదిరిందని గుర్తుచేశారు. మన ప్రాంతాల పరిపాలనకు లాజిక్‌గా, భౌగోళికంగా, ప్రజా ప్రయోజనాలపరంగా సరైనది ఎల్బీనగర్ సర్కిల్ మాత్రమే,అని శంకర్ రెడ్డి స్పష్టం చేశారు.బాలాపూర్ మండలాన్ని వెంటనే ఎల్బీనగర్ పరిధిలోకి తీసుకురావాలి,ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్థానిక ఎమ్మెల్యే చరవ చూపి బాలాపూర్ మండలాన్ని తిరిగి ఎల్బీనగర్ సర్కిల్‌లోకి తీసుకురావాలని, ఆయన డిమాండ్ చేశారు. పార్టీలు మారినా అభివృద్ధి అవసరం మాత్రం మారదు. ప్రజల ప్రయోజనాల కోసం నిర్దాక్షిణ్యంగా నిలబడాలిని అన్నారు.ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే భారీ ఉద్యమం, తక్షణమే ఈ విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలినీ అన్నారు.లేకపోతే బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించే దిశగా వెళ్లాల్సి వస్తుంది, అని కోలన్ శంకర్ రెడ్డి హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయండి

మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నవ చైతన్య కాలనీలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించి లబ్ధిదారుల తో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు.

## ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతకు దోహదం సంఘ సేవకుడు పాపిశెట్టి రాము



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాం తతకు దోహ దపడుతుందని ప్రముఖ సంఘ సేవకుడు , ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము శ్వేత దంపతులు చెప్పారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్ట తండా ఆంజనేయస్వామి ఆలయం లో గురువారం నిర్వహించిన ఆంజనేయ స్వాముల మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమాలలో వారు పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో భక్తి భావాలు పెంపొందుతుండడం శుభ పరిణామం అన్నారు.ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ అలవర్చుకొని ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ ఐ డి సీ ఏ పీ పరిరక్షణ కోసం డిసెంబర్ 7న 'చలో హైదరాబాద్' మహా ర్యాలీ

**"లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04):ఎల్ ఐ డి సీ ఏ పీ ని పరిశ్రమగా గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.. నేతల డిమాండ్. తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ డిసెంబర్ 7, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, ఎల్బీ స్టేడియంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ట్యాంక్‌బండ్ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు 'చలో హైదరాబాద్' మహా ర్యాలీని హైదరాబాద్ సాక్షిగా చూడనుందినీ అన్నారు.
తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహా ర్యాలీ, వేలాది మంది చర్మకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. భూముల పరిరక్షణ.. పరిశ్రమ హోదా రూ.12,000 కోట్ల బడ్జెట్ అమలు చేయాలి అన్నారు.ఈ ర్యాలీలో ప్రధానంగా ఉంచిన డిమాండ్లు..ఎల్ ఐ డి సీ ఏ పీ భూములను రక్షించాలినీ తెలిపారు.గత ప్రభుత్వం ప్రకటించిన రూ.12,000 కోట్ల బడ్జెట్‌ను వెంటనే అమలు చేయాలి.కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్%-%డైరెక్టర్లను నియమించాలి పేర్కొన్నారు.వేలాది మాదిగ%-%మోచీ%-%ఉపకులాలు పాల్గొనాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహా ర్యాలీని విజయవంతం చేయడానికి మాదిగ, మోచీ, సమగర మోచీ, డోర్, చమార్, మాదిగ ఉపకులాలన్నీ పెద్దఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు వినతి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రముఖులు..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎం ఆర్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ కేంద్ర ఎస్సీ కమిషన్ మెంబర్ రాములు,చింతా సాంబమూర్తి, బీజేపీ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ తెలంగాణ ఎస్సీ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ కాసీం, ముఖ్య సలహాదారు, ప్రిన్సిపల్, ఓయూ ఆర్ట్స్ కాలేజ్ డా. ఆరేపల్లి రాజేందర్, మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజమౌళి, సివిల్ సర్జన్, సమగర మోచీ గౌరవ అధ్యక్షులుమరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి,వైస్ ప్రెసిడెంట్ హమీల్పూర్ రవీందర్,జనరల్ సెక్రటరీ మొలుగు రాజు,ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు,దేవర నోమ రాజు,రాష్ట్ర కార్యదర్శి బైగళ్ల ఓంప్రకాష్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.